HHR17-1-9-TE

# యేసు యొక్క చివరి మాటలు: ప్రకటన గ్రంధము - కార్యక్రమం 9

**అనౌన్సర్a:...**క్రైస్తవుల్లో దాదాపు సగంమంది యేసు క్రీస్తు తమ జీవితకాలంలోనే తిరిగి వస్తాడని నమ్ముతున్నారు. ప్రకటన గ్రంధంలో యేసు, క్రైస్తవ సంఘానికి భవిష్యత్తును గురించి చెప్పిన మాటలు వ్రాయబడినాయి. శ్రమల కాలంలో భూమిపైన జరిగే భయంకర సంఘటనలను, అంత్యక్రీస్తుకు, పాపులకు కలుగాబోయే సంఘటనలను గురించి హెచ్చరిస్తున్నాడు. హర్మగిద్దోను యుద్ధంలోను, రెండవ రాకడలోను, వెయ్యేండ్ల పరిపాలన కాలంలోను, అంత్యతీర్పులోను ఏమౌతుందో చెబుతూ నిత్య భవిష్యత్తులో ప్రజల కేంజరుగుతుందో వివరించాడు. ఈ ధారావహికలో, ప్రకటన గ్రంధంలోని సందేశాన్ని అర్ధం చేసుకోడానికి సహాయకరంగా, ప్రకటనలోని ఒక్కొక్క అధ్యాయాన్ని మనం లోతుగా పరిశీలించబోతున్నాము.

ఈ రోజు “హర్మగిద్దోను, రెండవ రాకడ, నిత్య భవిష్యత్తు, ప్రకటన 14-22” అనే అంశంపై మూడు భాగాల ధారావాహికను ప్రారంభించబోతున్నాము. మన అతిధులు డా. ఎడ్ హిండ్సన్, లిబర్టీ యూనివర్సిటీ యొక్క స్కూల్ ఆఫ్ రిలీజియన్స్ కు డీన్. మత విషయాలలో అనుభవమున్న ప్రోఫసర్. నలభైకి మించిన పుస్తకాల్ని వ్రాసాడు. డా. మార్క్ హిట్చ్ కాక్, డల్లాస్ థియోలాజికల్ సమినరీలో బైబిలు ప్రొఫెసరుగా పనిచేస్తున్నారు. బైబిలు ప్రవచనాల గురించి 30 పుస్తకాలను వ్రాసారు. ఫైత్ బైబిలు చర్చ్‌లో సీనియరు పాస్టరుగా ఉన్నారు. డా. రోన్ రోడేస్ కూడా డల్లాస్ సేమినరీలో ప్రొఫెసరుగా పనిచేస్తున్నారు. రేజనింగ్ ఫ్రం ద స్క్రిప్చర్స్ పరిచార్యలకు అధ్యక్షులుగా ఉన్నారు. ప్రవచనాలను గురించి 70 పుస్తకాలను వ్రాసారు. ఈ ప్రత్యేక జాన్ ఆంకర్ బర్గ్ షో లో మాతో యేకీభావించండి.

*****

**డా. జాన్ ఆంకర్ బర్గ్:...**మా కార్యక్రమానికి స్వాగతం. నా పేరు జాన్ ఆంకర్ బర్గ్ ఈ కార్యక్రమంను చూస్తున్నందుకు వందనములు. క్రైస్తవులకు లభిస్తున్న శుభవార్తను గురించి నేడు ప్రకటిస్తున్నాం. శ్రమల కాలం తరువాత, వెయ్యేండ్ల రాజ్య పరిపాలన తరువాత జరుగుతాయని దేవుడు చెప్పిన సంగతులను చర్చిద్దాం. మనామా నిత్య భావిష్యత్తులోనికి వెళ్ళినప్పుడు క్రొత్త యెరూషలేముంటుంది, క్రొత్త ఆకాశం, క్రొత్త భూమి సృష్టించబడతాయి. దీన్ని గురించి లోతుగా చర్చిద్దాం. మీరు ఈ సంగతులను మునుపు విననట్లైతే, తప్పక ఈ కార్యక్రమంను చూడండి.ఈ కార్యక్రమంలో డా. ఎడ్ హిండ్సన్, డా. మార్క్ హిట్చ్ కాక్, డా. రోన్ రోడేస్ పాల్గుంటున్నారని మీకు ముందే చెప్పాము. ఎడ్ మనం ఈ కార్యక్రమంలో ఏభాగానికి చేరుకున్నాం. ప్రకటనలో ఏ అంశాన్ని చర్చించాం, ఈ రోజు ఏంమాట్లాడబోతున్నామనే సంగతుల్ని చెప్పండి.

**డా. ఎడ్ హిండ్సన్:...**మంచిది జాన్. ప్రకటన గ్రంధాన్ని ఏడు భాగాలుగా విబజిస్తే ఇలాంటి విభజన ఈ గ్రంధానికి చాలా మంచిది. ఎందుకంటే ఇది ఏడు సంఖ్యకు ప్రాధాన్యత నిస్తున్నది. మొదటి అధ్యాయంలో దీన్ని గురించిన ఉపోద్ఘాతం. పునరుత్తనుడైన యేసు. పత్మాసు దీవిలో యోహానుకు ప్రత్యక్షమై గ్రంధాన్ని వ్రాయమని ఆజ్ఞాపించాడు. రెండవది. ప్రకటించ బడటం. మొదటి శతాబ్దంలో యేసు ఆసియా మైనరులోని ఏడు సంఘాలకు ఏడు పత్రికలను పంపించాడు.ఐతే, ఇవి అన్ని సంఘాలకు అన్ని కాలాల్లో వర్తిస్తాయి. మూడవ అంశం. గ్రంధంలో వచ్చిన సమస్యను పరిష్కరించగల వ్యక్తి. గ్రంధాన్ని విప్పేందుకు యోగ్యుడైనవాడు. ముద్రలు విప్పి, దేవుని తీర్పులను ప్రకటించి ఎవుని రాజ్యాన్ని భూమికి తీసుకుని వచ్చేవాడు. గొర్రెపిల్ల క్రీస్తు ప్రత్యక్షమవడం. మన ఆరాధనకు యోగ్యుడు. గ్రంధాన్ని విప్పేందుకు యోగ్యుడు తర్వాత నాలుగవది తర్వాత 6-11 అధ్యాయాలలో దేవుని న్యాయ తీర్పును చూడగలం. ఏడు ముద్రల విప్పబడటం, తర్వాత ఏడు బూరల తీర్పులను గురించిన వివరాలు.

ఇప్పుడు మనం పుస్తకం మధ్య భాగంలోకి వస్తాం. ఇది ఐదవ అంశం. అంత్య దినాల నాటకంలోని నటులు. అంత్య దినాలలో ఏడుగురు ఎంతో ముఖ్యమైన పాత్రను పోషిస్తున్నారు. ఆ తర్వాత ఆరవ అంశం. ఏడు చివరి తెగుళ్ళు, ఏడు పాత్రల తీర్పులు, యేసు క్రీస్తు పరలోకం నుండి భూమికి విజయంతో తిరిగి రావరంతో ముగిసిపోతాయి. క్రూరమృగం, క్రీస్తు విరోధి, అబద్ద ప్రవక్తలు ఓడించబడటం. యేసు క్రీస్తు తన వెయ్యేండ్ల రాజ్యాన్ని భూమిపైన స్థాపించి వెయ్యి సంవత్సరాలు భూమిని పరిపాలించడం ఆ తర్వాత ఏడవదిగా, చివరి మాట. అన్నిటిలో ఇదే చక్కని భాగం. క్రొత్త ఆకాశం, క్రొత్త భూమి నూతన యెరూషలేము దానే ఈ రోజు చర్చిస్తున్నాం. అది ఎంతో అద్భుతమైన స్థలం. అది మానవ వివరణకు మించినది. అక్కడ శాపాలనేవి ఉండవు. సూర్యుడు, దేవాలయం, బాధ, మరణం, దుఃఖం, ఏడ్పు ఇలాంటివి ఏవీ ఉండవు. ఇది రక్షణ పొందిన వారి నిత్య నివాసం ఇది శాశ్వత నగరం.

**ఆంకర్ బర్గ్:...**ఔను. కొన్ని వచనాల్ని తెరపైన చూపిస్తాను. తర్వాత మీరు దానికి వివరణ చెప్పండి. యేసు తెలిపిన సమాచారాన్ని యోహాను పుస్తకంలో రాశాడు. క్రొత్త ఆకాశాన్ని క్రొత్త భూమిని చూచితిని, మొదటి ఆకాశం మొదటి భూమి గతించిపోయెను. సముద్రం ఇక లేదు తర్వాత నూతన యెరూషలేము అను పరిశుద్ధ పట్టణము పెండ్లి కుమార్తెలా దేవుని వద్దనుండి దిగి వచ్చుట చూచితిని దేవుని నివాసం మనుష్యులతో కూడా ఉన్నది. ఆయన వారితో కాపురముండును వారాయన ప్రజలు, దేవుడు తానే వారికి తోడై యుండును. వారి కన్నుల భాష్పాల్ని తుడిచి వేయును. మరణము ఇక ఉండదు. దుఃఖం, ఏడ్పు ఉండదు. మొదటి సంగతులు గతించెనని గొప్ప స్వరం చెప్పగా వింటిని. ఈ వాక్యాన్ని చదివిన తర్వాత మీకు తోచే మొదటి సంగతేమిటి?

**డా. మార్క్ హిట్చ్ కాక్:...**అక్కడ ఉండబోయే కొన్నింటిని. ఇది తెలుపుతుంది కొన్నింటిని గూర్చి ఇకపైన ఉండవని వ్రాయబడింది, అనేకమైనవి ఇకపై అక్కడ ఉండవు. వాటిని మనం చదువుతాం. కన్నీరుండదు,

మరణ ముండదు, దుఃఖముండదు,  ఏడ్పు ఉండదు. జీవితంలో బాధలు, కష్టాల వలన కలిగే సమస్యల్ని ఊహించుకోండి. నిరంతరం వదలని నొప్పి. మన ప్రియులు చనిపోతుంటారు. లోకం మొత్తంలో ఉన్న విషాదం. అక్కడ ఉన్నవాటి లాగే అక్కడ లేనివి కూడా ఎంతో అద్భుతమైనవే. ఇదే పరలోకం, నిజంగా పరలోకం ఎందుకవుతుందంటే అక్కడ యేసు ప్రభువున్నాడు. ఆయన్ను మనం ముఖా ముఖిగా చూడబోతున్నాం. అది దేవుని మహిమతో నిండి ఉంటుంది. ఇదే పరలోకాన్ని నిజంగా పరలోకం చేస్తుంది.

**డా. రోస్ రోడేస్:...**గతంలో పోగొట్టుకున్నది మానవాళి మరల దొరుకుతున్నది. ఆదికాండంలో పాపం చేసిన ఆదాము, ఏదేను వనాన్ని పోగొట్టుకున్నాడు. ఐతే నిత్యరాజ్యంలో మరల ఆ స్వర్గం దొరుకుతుంది. ఆదికాండంలో పాపం వలన మానవాళి జీవ వృక్షానికి దూరంగా తరిమి వేయబడింది. ఐతే మనం పరలోకం చేరితే, నూతన యెరూషలేముకు వెళితే, జీవ వృక్షం మరల లభిస్తుంది. ఆదికాండంలో మనిషి పాపం చేసిన తర్వాత, మనుష్యులు చనిపోయారు. లోకంలో మరణం, ఏడుపు, బాధలు, ఐతే, నిత్య రాజ్యంలో మరణం బాధలు, ఇక లేవు. ఆదికాండంలో సాతాను విచ్చలవిడిగా తిరుగుతుండేవాడు, ఐతే నిత్య రాజ్యంలో అతడు నిత్యకాలం చెరలో వేయబడతాడు. ఎన్నడు వెలుపలికి రాలేదు. ఇలాంటి అనేక డజన్ల ఉదాహరణలు మన పరిస్థితి పూర్తిగా మారిపోతుందని తెలుపుతున్నాయి. మరో సంగతి దీనికి అంతం లేదు. ఎడ్ మాట నిజం ఇది చివరి మాట. ఐతే ఇది కలకాలం సాగిపోతుంది. దీనికిక అంతం లేదు.

**ఆంకర్ బర్గ్:...**ఔను క్రొత్త ఆకాశం, క్రొత్త భూమిని సృష్టిస్తాననే దేవుని మాట ఆసక్తికరంగా ఉన్నది. నూతన యెరూషలేమున్నది నూతన యెరూషలేమును వర్ణించేందుకు యోహానుకు మాటలు చాలలేదనిపిస్తున్నది. దానిని గురించి చెప్పండి.

**హిండ్సన్:...**పట్టణపు రాజవీధి శుద్ధ సువర్ణమయమై స్వచ్ఛమైన స్ఫటికమును పోలియున్నది. దాన్ని పన్నెండు గుమ్మములు పన్నెండు ముత్యములన్నాడు. ఆ గుమ్మాలు చాలా పెద్ద ముత్యపు చిప్పలోనుండి వచ్చి యుండాలి.

దేవుడు ఆ పనిని చెయ్యగలడు. నిజంగానే, ఐతే, గోడలు విలువైన రాళ్ళతో కట్టబడ్డాయి. మరొక ఆసక్తికరమైన అంశమేమంటే, ఇశ్రాయేలీయుల పెన్నెండు గోత్రముల పేర్లు గుమ్మములకివ్వబడ్డాయి. ఐతే నగరపు పునాదులకు పన్నెండుగురు అపోస్తలుల పేర్లున్నాయి. పరలోకంలో నిత్యత్వంలో, మొత్తం దేవుని కుటుంభమున్నది. పాత నిబంధన పరిశుద్ధులు క్రొత్త నిబంధన పరిశుద్ధులు. శ్రమల కాలం వెయ్యేండ్ల పాలన కాలపు విశ్వాసులు. అన్ని కాలాలకు చెందిన విశ్వాసులందరూ, ఈ అద్భుత స్థలంలో ఉన్నారు.

**రోడేస్:...**ఇంకొక సంగతి. పట్టణం నిండుగా బంగారం విలువైన రాళ్ళు ఉన్నాయని చెప్పారు. దాన్ని ఊహించండి. వెలుగైన దేవుడు పట్టణాన్ని వెలిగిస్తున్నాడు. చూశారా, దేవుని మహిమ ఎంతో అద్భుతమైనది. ఆ బంగారంలోనుండి అక్కడున్న అనేక వజ్రాలలో నుండి, వెలుగు ఏవిదంగా అద్భుతంగా ప్రతి ఫలిస్తున్నదనే సంగతిని ఊహించండి. చూశారా, యోహాను వీలైనంత మంచి పదజాలంతో ఈ సంగతుల్ని వివరిస్తున్నాడు. ఐతే అక్కడి వైభవం అతడి వివరణకు మించి ఉంటుంది. ఎందుకంటే దీని ఘనతను ఎవ్వరూ ఊహించుకోలేరు. ఏ కన్ను దీనిని చూడలేదు. ఏ చెవి వినలేదు. కనుక, యోహాను వివరణ కన్నా ఇది మెరుగైనది.

**హిండ్సన్:...**వర్ణనకు అందని దాన్ని వర్ణించడమనే సవాలు.

ని **రోడేస్:...**జమే.

**హిండ్సన్:...**ప్రకటనలో కనబడుతుంది. మన అల్పజ్ఞానంతో దీన్ని అర్థం చేసుకునేందుకు ప్రయత్నించినా, ఇది మన ఊహలకు మించినది. అద్భుతమైనది. దీన్ని తప్పక గ్రహించాలి.

**హిట్చ్ కాక్:...**యోహాను వివరిస్తున్న పరలోక పట్టణం, వెయ్యిన్ని నాలుగు వందల మైళ్ళ ఘన చెతురశ్రం. ఈ వాక్య భాగంలో నాకు రెండు అంశాలు కనిపిస్తున్నాయి. ఇక్కడ క్రొత్త ఆకాశం, క్రొత్త భూమి ఉన్నాయి. ప్రస్తుతపు ఆకాశాన్ని, భూమిని దేవుడు తీసుకుని క్రొత్తవిగా చేశాడు. కనుక పట్టణం, క్రొత్త యెరూషలేము పరలోకం నుండి క్రిందికి వచ్చి కొత్త భూమిపై కూర్చుంటుంది. ఇది నిత్యకాలానికి ప్రధాన నగరం లేక రాజధాని నగరం లాంటిది. ఆ పరలోక పట్టణం క్రొత్త యెరూషలేము వెయ్యిన్ని నాలుగు వందల మైళ్ళ ఘన చతురస్రం. అరణ్యంలోని గుడారంలో, 15 అడుగుల ఘనచతురస్రం అతి పరిశుద్ధస్థలమున్నదని కొందరన్నారు. సొలొమోను దేవాలయంలో ఇది 30 అడుగుల ఘనచతురస్రం. ఇక్కడ ఉన్న వెయ్యిన్ని నాలుగొందల మైళ్ళ ఘనచతురస్రం, - ఈ పరలోక పట్టణంలో దేవుని సింహాసనమున్నది; దేవుని నివాసస్థలం, ఈ అతి పరిశుద్ధ స్థలంలో దేవుడు నివసిస్తున్నాడు. కనుక, ఏదేనువనంలో నుండి తరిమి వేయబడిన మానవుడు, దేవుని సన్నిధికి తీసుకురాబడతాడు. ఇది ఏదేను దేవాలయ పట్టణమని కొందరన్నారు. ఈ పెద్ద దేవాలయ పట్టనంలో ఇది ఏదేను వనంలాంటిది. ఈ పెద్ద అతి పరిశుద్ధ స్థలంలో మనం దేవునితో సహవాసం చేస్తాం.

**రోడేస్:...**చూడండి. జాన్, దానంతటికీ ముందు, పాత ఆకాశం, పాత భూమి అగ్ని ద్వారా దాహించబడుతుంది. సాతాను లోకమంతా తిరిగుతున్నాడని గుర్తించుకోండి. అతడితో ఎన్ని దయ్యాలున్నాయో ఏమో! దూతల్లో మూడవ భాగం సాతాను తోటి వెళ్ళిపోయారు. కనుక వారిపైని సృష్టి మొత్తం సాగుతున్నది. దేవుడీ భూగ్రహాన్ని, మొత్తం ప్రపంచాన్ని అగ్నితో దహించి వేస్తాడు. సాతాను గుర్తులన్ని తొలగిపోతాయి. మానవ పాపంలో మిగిలిన దంతా తొలగించబడుతుంది. నిత్య రాజ్యం కోసం సమస్తం, పరిపూర్ణంగా, దానికి సరిపోయే విధంగా పునర్నిర్మింపబడుతుంది.

**ఆంకర్ బర్గ్:...**ఔను, క్రొత్త యెరూషలేము 1400 మైళ్ళ ఘనచతురస్రమనే మాట బాగుంది. దాన్ని నిర్మిస్తే, న్యూయార్క్ నుండి కొలరాడో వరకు తీసుకు వెళుతుంది. ఇది గ్రౌండ్ ఫ్లోర్.ఇప్పుడు 1400 మైళ్ళు పైకెళ్లాలి.

దీని నిండుగా గదులు. అంతపైకెల్లాలని నా కోరిక. ఇప్పుడు మన క్రొత్త శరీరాలతో లిఫ్ట్ వెయిన్ని నాలుగు వందల మైళ్ళు క్రిందికి దిగే వరకు వేచి ఉండవలసిన పనిలేదు ఒక్క క్షణంలో క్రింద విందులో కలుసుకోగలం. క్రొత్త శరీరంతో ఊహకు అందని విదంగా ప్రయాణం చెయ్యగలం.

**రోడేస్:...**పునరుత్థాన శరీరం గురించి చెప్పారు. మన శరీరం మెరుగు పడుతుందని చెపుతుంటాను. మెరుగు పడిన శరీరానికి ఏ సమస్యలు ఉండవు దానికి వృద్ధాప్యం లేదు. కుళ్లిపోదు. గుండె జబ్బులనేవి ఉండవు. ఎన్నడు కిడ్నీ సమస్యలుండవు. మీ జుత్తు ఊడదు. తెల్ల బడదు, మీ శరీరం పరిపూర్ణంగా ఉంటుంది. మనం పునరుత్థాన శరీరంతో ఆహారాన్ని భుజించగలం. యేసు మరణించి లేచి నాలుగు సార్లు ప్రజలతో కలిసితిన్నాడు. మన పునరుత్థాన శరీరం యేసులాగుంటుందని బైబిలన్నది.

**హిట్చ్ కాక్:...**మనం బరువు పెరగము

**రోడేస్:...**నిజమే.

**ఆంకర్ బర్గ్:...**మంచిది. ఇక్కడ విరామం తీసుకుందాం. తిరిగి వచ్చిన తర్వాత క్రొత్త ఆకశం క్రొత్త భూమిలో ఏం జరుగుతుందో తెలుసుకుందాం. ఇది ముఖ్యమైన అంశం. తప్పక వినండి.

*****

**ఆంకర్ బర్గ్:...**మంచిది మేము మళ్ళీ వచ్చాం. ఎడ్, రెండు సంగతుల్ని గురించి మనం మాట్లాడాలి. మొదటిగా సంఘాలకు తెలిపేందుకు, నా దూతను పంపిస్తున్నానని యేసు చెప్పాడు. అనగా, ఈ అంశాల్ని సంఘాలలో బోధింపబడాలి. ఇపుడు పాస్టర్లను అడుగుతున్నాను. ప్రకటన గ్రంధాన్ని మీ సంఘస్తులకు బోధించాలి? ప్రజలిలా చెయ్యాలని యేసు చెబుతున్నాడు. ఇదే మొదటి అంశం వివరించండి.

**హిండ్సన్:...**ఇది యేసు ఎంతో దయతో చెప్పిన మాట. ఇదిగో నా సందేశం. దీన్ని మీకు తెలిపానన్నాడు. భవిష్యత్తులో ఏమౌతుందో మీకు తెలిపానన్నాడు. దీన్ని మీ సంఘాలలో ప్రకటించమన్నాడు. కనుక ఏ సంఘమైనా ప్రకటన గ్రంథాన్ని బోధించక పోతే, దేవుని సందేశాన్ని వివరించడం లేదన్న మాట. బైబిలులో పెద్ద భాగాన్ని వారు వదిలివేస్తున్నారు. బైబిలులో 25 శాతం ప్రవచనమే ఐనట్లైతే, ఇది ప్రవచనమే గనుక దీన్ని ప్రకటించాలని వాక్యం చెబుతున్నది. పాత నిబంధన ప్రవక్తలు యెషయా, యిర్మీయా, దానియేలు వంటి వారి సందేశాన్ని మనం ప్రకటిస్తే ఈ క్రొత్త నిబంధన ప్రవచన గ్రంథాన్ని కూడా బోధించాల్సిందే.

ఇది సరిగా అర్థంకాని భాష కాదు. ఏదో ఫజిల్లా గందరగోలమైన సమాచారం కాదు. దీని అర్థం స్పష్టంగానే ఉన్నది. మామూలు వ్యక్తులు కూడా చదివి ధ్యానించి అర్థం చేసుకోగలరు. యోహాను, ఈ పుస్తకాన్ని ఎఫెసు సంఘానికి పంపినప్పుడు వారు రెండేళ్ళు దీన్ని పరిశీలించి ఉండరనుకుంటాను, వారు మొదటి నుంచి, చివరి వరకు చదివేసి, దేవునికి స్తోత్రమని చెప్పి ఉంటారు.

**ఆంకర్ బర్గ్:...**దీన్ని అన్ని చర్చీలలోను ప్రజలకు బోధించాలి ఇక్కడ హెచ్చరికలాంటి మరో అంశమున్నది. దీనితో మరి దేనినైనా కలుపు కూడదని హెచ్చరిక ప్రకటన 22:18 లో ఉన్నది. వీటితో మరి దేనినైనా కలిపితే గ్రంథంలోని తెగుళ్ళు వానికి కలుగుతాయనే హెచ్చరిక. ప్రకటన గ్రంథాన్ని బోధించే, పాస్టర్లలో ఎందరు. గ్రంథంలోని సంగతుల్ని వదిలి వేస్తున్నారో నాకు సరిగా తెలియదు వారు మారుస్తారు. అలా చెయ్యొద్దని దేవుడు హెచ్చరిస్తున్నాడు.

**హిండ్సన్:...**అలా చేయకండి. ఔను. ఈ పుస్తకంలోని సంగతులు స్పష్టంగానే ఉన్నాయి. ఏవేవో ఊహించుకోకండి. ఐతే అంశాన్ని తక్కువ చేయకూడదు. దాని ప్రభావాన్ని తగ్గించకూడదు. అలా చేస్తే సందేశాన్ని మనం ప్రకటించడం లేదన్నమాట.

**రోడేస్:...**ఇతర శాఖల గురించి అబద్ద ప్రవక్తలను గురించి కూడా హెచ్చరించబడింది. ఈ శాఖలను ప్రత్యేకంగా ప్రస్తావించకుండా, తమ సొంత బాధలకు అనుగుణ్యంగా, ప్రకటన గ్రంధాన్ని కొందరు తర్జుమా చేశారని చెప్పగలను. కొన్ని శాఖల వారు ప్రకటనలో అదనపు సంగతుల్ని కలిపారని కొన్నిటిని తొలగించారని కూడా చెప్పగలను. జాన్, ఇప్పటికే మృతులైన వీరు, ఈ హెచ్చరికను బట్టి ఎలాంటి స్థితిలో ఉన్నారో ఊహించలేకున్నాను.

**హిట్చ్ కాక్:...**పలువురు నేడు దీన్ని గురించి మాట్లాడుక పోవడం విచారకరం. దీనిలో రకరకాలుగా సాతాను ప్రభావమున్నాడని నేను నమ్ముతున్నాను. నీవే సాతనువైతే, నీవు నరకానికి వెళ్తావని చెబుతున్న గ్రంధాన్ని ప్రజలు చదవాలని ఆశిస్తావా అని అని ప్రజలను అడుగుతున్నారు? కనుక దీనిలో సాతాను ప్రభావమున్నదనుకుంటాను. నాకైతే, ఒక సంఘానికి పాస్టరుగా నేను చూస్తున్న విచారకరమైన అంశమేమిటంటే, కొన్ని సంఘాల్లో ప్రకటన గ్రంధపు సత్యాలు బోధించబడటం లేదు. మనం జీవిస్తున్న ఈ కాలంలో ప్రకటన గ్రంధంలోని సంగతులు, సంఘ చరిత్రలో ఇతర కాలాలకంటే ఇప్పుడే మనకు ఆశాభావం అధికంగా అవసరం. ఆ ఆశాభావాన్ని పూర్తిగా ఇచ్చేపుస్తకం ఈ గ్రంధం నేటి సంఘాలలో నమ్మకంగా బోధించక పోవడం నాకెంతో విచారాన్ని కలిగిస్తున్నది.

**ఆంకర్ బర్గ్:...**సరే, మీరు ప్రకటనను బోధించాలనుకుని, దీనిలోని సమాచారాన్ని పరిశీలించినపుడు ఈ గ్రంధంలోని మర్మాలను వివరించే ధైర్యం మీకు ఎలా కలిగింది?

**హిట్చ్ కాక్:...**చూడండి. నాకు పన్నెండేళ్ళ వయసులో ద లేట్ గ్రేట్ ప్లానెట్ ఎర్త్ ను చదివిన తరువాత 70 దశకంలో నాకు బైబిలు ప్రవచనాలను పరిశీలించాలనే ఆసక్తి కలిగింది. ఈ మర్మాల్ని కొంతకాలం లోతుగా పరిశీలించాను. ఆ తర్వాత నేను ప్రభువు కోసం జీవించలేదు. మళ్ళీ ఇరవై ఏళ్ళ వయసులో బైబిలు

అధ్యయనాన్ని ప్రారంభించిన తర్వాత, బైబిలులో అనేక భాగాలు ఏంచెబుతున్నాయనేది, అర్ధం కాలేదు. ప్రవచన మర్మాలను తులుసుకోడానికి బైబిలును జాగ్రత్తగా చదవ సాగాను.

ప్రకటన గ్రంధపు అధ్యయనం చాలా కష్టమైనదే. ఐతే దేని వివరణకు మిగతా లేఖనాల్లో వాడిన ప్రాధమిక సూత్రాలనే వాడితే, ప్రకటన ఏమి చెబుతున్నదో సులభంగా అర్ధం చేసుకోగలం. మార్కెటులో దీన్ని గురించి అనేక మంచి కామెంటరీలు దొరుకుతున్నాయి. మనం పాస్టర్లతో కూడా చర్చించవచ్చు. మన ప్రజలకు ప్రకటన గ్రంధాన్ని బోధించకపోతే వారికి అపకారం చేస్తున్నామనుకుంటాను. ముఖ్యంగా మనకు మనమే అపకారం చేసుకుంటున్నాము.

**ఆంకర్ బర్గ్:...**ఔను. మీరు హాలీవుడ్ లో మంచి రాక్ స్టార్ సంగీత విద్వాంసులు ప్రవచనం ద్వారా ప్రభువు వద్దకు వచ్చారు. ప్రకటన గ్రంధాన్ని ప్రజలకు బోధించే ధైర్యం మీకు ఎలా వచ్చింది?

**రోడేస్:...**ఇదిగో చూడండి. బైబిలు ప్రవచన వివరాలను తెలుసుకున్న తరువాత ఏం జరిగిందంటే, బైబిలు నిజంగానే దేవుని వాక్యమని నాకు పూర్తి నమ్మకం కలిగింది. దేవుడొక్కడే భవిష్యత్తును చెప్పగలడు. మరెవ్వరూ చెప్పలేరు. ఎందరు మాంత్రికులు దేశంలోనూ లోకంలోనూ ఉన్నారు గాని ఎవ్వరూ భవిష్యత్తును చెప్పలేరు. ఈ గ్రంధం భవిష్యత్తును తెలుపుతున్నది. కనుక దేవుని వాక్యమని మొదటిసారి నమ్మాను. వాక్యాన్ని నమ్మిన తరువాత ఒక విచిత్రం జరిగింది. యువ క్రైస్తవుడనైన నా మనసులో డల్లాస్ సెమినార్ ప్రొఫసర్లు వ్రాసిన పుస్తకాలన్నిటినీ చదవాలనే ప్రేరేపణ కలిగింది. ఎందుకు ఆ సెమినరీ నన్ను ఆకర్షించిందో సరిగా తెలియదు – దేవుని చిత్తమని మాత్రమే చెప్పగలను. జాన్ వల్వూర్డ్, డ్వైట్ పెంతెకోస్తు, చార్లెస్ రైరే అందరి పుస్తకాల్ని చదివాను. మరింత నేర్చుకోవాలనే తీవ్రమైన కోరిక. మొదటి సారి ఆత్మ ప్రకారం సజీవంగా మారాను. తద్వారా షో వ్యాపారాన్ని హాలీవుడ్ ను వదిలి సేమినరీకి వెళ్ళాలనే కోరిక కలిగింది. ఇది సరైన తీర్మానమని చెప్పగలను. నిజమే, హాలివుడ్ లో ఉన్నంత పరపతి డబ్బు దీన్లో లేవు. ఐతే ఇహలోకపు పనుల

కంటే ఈనా సేవయే మేలని చెప్పగలను. దేవుడీ పనిని చేయమన్నాడు. దీన్ని వదిలేసి నేను మరే పనిని చెయ్యను.

**ఆంకర్ బర్గ్:...**మీరు ఒక సెమినరీకి డీన్ గా ఉన్నారు. విద్యార్ధులకు బోధిస్తుంటారు. "మీలో హాలివుడ్ ను వదిలేసి మేము సేవలోకి రమ్మని" పిల్లలు చెప్పారనుకోండి. ఏమని జవాబిస్తారు.

**హిండ్సన్:...**చూడండి. మా తల్లి దండ్రులు ఇద్దరు ఎనిమిదవతరగతిలో చదువు ఆపేశారు. వాళ్ళు ఏ పుస్తకాల్ని చదివారు. వార్తా పత్రికలను కూడా ఎన్నడూ పూర్తిగా చదవరు. కనుక, దేవుడు నా బాల్యంలో నన్ను రక్షించినపుడు, దేవుని ప్రేమను నాలో కలిగించాడు. నాకు పదహారేళ్ళు వచ్చేసరికి బైబిలును చదివి ముగించాను. రోన్ లాగే బైబిలును మరింత తెలుసుకోవాలనే కోరిక కలిగింది.

ఐతే ప్రకటన గ్రంధాన్ని వదలొద్దని విద్యార్ధులకు చెబుతుంటాను. మొత్తం అర్ధాన్ని గ్రహించేందుకు దాన్లోని ప్రతి అంశాన్ని తెలుసుకోవాల్సిన పన్లేదు. యేసు నిజంగానే మళ్ళీ వస్తున్నాడని ఆయన్ను కలుసుకునేందుకు ప్రజలు సిద్ధంగా ఉండాలని వారికి అర్ధమయ్యేలా వివరించాగాలిగితే చాలు.

అంతే కాక, ప్రకటన గ్రంధంలోని కొన్ని విపరీత అంశాల్ని బట్టి మీరు దారితప్పి పోకూడదు. ముఖ్యాంశంపై దృష్టి నిలపండి. గ్రంధంలోని సాధారణ అంశాలే ముఖ్యాంశాలు.

ప్రకటన 22:17 లో యేసు ఇచ్చిన అద్భుతమైన ఆహ్వానంతో గ్రంధం ముగుస్తుంది. ఆత్మయు, పెండ్లి కుమార్తెయు. రమ్ము అంటున్నారు. వినువాడును 'రమ్ము' అనాలి. దప్పిగోనిన వానిని రానిమ్ము. ఇచ్ఛయించు వానిని రానిమ్ము. ఈ గ్రంధపు సందేశం మనల్ని భయపెట్టేందుకు వ్రాయబడలేదు. సమయమున్నప్పుడే యేసు క్రీస్తు వద్దకు రమ్మని ఇది ఆహ్వానిస్తున్నది. ప్రకటన గ్రంధాన్ని చదివినపుడు యేసు క్రీస్తు వద్దకు రమ్మనే పరిశుద్ధాత్మ పిలుపును మనం గ్రహిస్తాం. క్రీస్తు వధువైన యేసు వద్దకు రమ్మని

పిలుస్తున్నారు. యేసే స్వయంగా 'రమ్మని' పిలుస్తున్నాడు. సమయమున్నప్పుడే, నిరీక్షణ ఉన్నప్పుడే క్రీస్తు వద్దకు రమ్మనే పిలుపు.

ఈ వివిధ రకాల తెగుళ్ళు, రకరకాల తీర్పులు, ఘోర విషాదాలు, మీకు జరగాల్సిన పనిలేదు. ఎందుకంటే మీరు చేసిన పాపాలకు దేవుని ఆగ్రహాన్ని రక్షకుడు తానే భరించాడు. మనమాయనను తెలుసుకుంటే, కోపాగ్నికి గురికాకుండా, దేవుని కృపను మహిమను అనుభవించగలం. అందుకే, ప్రభువైన యేసు కృప మీకు తోడైయుండును గాక అంటూ గ్రంధము ముగుస్తున్నది. పతనమైన లోకానికి దేవుని కృపా సందేశం ప్రకటన గ్రంథంలో ఉన్నది సమయముండగానే కృపాకాలంలోనే దేవుని వద్దకు రండి. ఇప్పుడే ప్రార్థించండి.

**ఆంకర్ బర్గ్:...**మంచిది ఎడ్, ఇప్పుడు ప్రజల కోసం ప్రార్థించండి. ఈ దారావాహికను చూస్తూ, సందేశాన్ని వింటున్న ప్రజలు, జీవితంలో ఒక స్థానానికి చేరుకొని, "యేసు నాకు కావాలి నేను తప్పక పరలోకానికి వెళ్ళాలి. సంఘం, రేపే పైకెత్తబడినట్లైతే నేను ఈ లోకం నుండి వెళ్లి దేవునితో నిత్యత్వం ఉండాలని కోరుకుంటున్నారేమో". మీరు దీన్ని గురించి ప్రార్థించాలి. ప్రజలారా! ప్రభువును నిజంగా మీ జీవితంలోకి ఆహ్వానించాలనుకుంటే, ఎడ్ ప్రార్థిస్తున్న మాటలనే మీరు కూడా ప్రార్థించండి. దేవుడు తప్పక మీ ప్రార్థనను ఆలకిస్తాడు. దేవుడు నిన్ను రక్షించి మారుస్తాడు, నీ పాపాల్ని క్షమిస్తాడు. ఎడ్ ప్రార్థనలో నడిపించండి.

**హిండ్సన్:...**యేసుపై నీకున్న విశ్వాసాన్ని, ఆయన సిలువపై నీకోసం చేసిన పనిని ప్రార్థన తెలుపుతుంది. ప్రార్థనలో వాడే పదాలు కాదు, నీ హృదయ వైఖరియే ముఖ్యం. ఐతే మీరీ విధంగా ప్రార్థించవచ్చు.

ప్రియ ప్రభువా! క్రీస్తు నా కొరకు సిలువపై మరణించాడని నమ్ముతున్నాను. ఆయన మృతుల్లోంచి లేచాడని, నిత్య జీవాన్ని నాకు ఇవ్వ జూపుతున్నాడని నమ్ముతున్నాను. ఆయనను నా రక్షకునిగా అంగీకరిస్తున్నాను. విశ్వాసంతో ప్రార్థిస్తున్నాను యేసు నామమున ప్రార్థిస్తున్నాను. దేవుడు తప్పక కృప చూపిస్తాడు. ఆమెన్.

ఇలాంటి ప్రార్థనకు దేవుడు జవాబిస్తాడు. యేసు నిన్ను రక్షించి సరికొత్త జీవితానిస్తాడు. క్రొత్త ఆకాశం, క్రొత్త భూమి నూతన యెరూషలేములలో నిత్యం నిలిచి ఉండే జీవితం.

**ఆంకర్ బర్గ్:...**ఔను. ఆయనను అంగీకరించిన వారికి, దేవుని పిల్లలగుటకు ప్రభువు అధికారాన్నిచ్చాడని బైబిలు చెబుతున్నది. మీరిలా ప్రార్థించినట్లయితే దేవుడు మీకు అనేక ఆశీర్వాదాలనివ్వగలడు.

*****

**మా మరిన్ని టీవీ ప్రోగ్రాముల్ని చూసేందుకు ఉచిత John Ankerberg Show App చెసుకొండి**

**"యేసు క్రీస్తును అంగీకరించడానికి ప్రార్థించు" @ JAshow.org ను**


ద జాన్ ఆంకర్ బర్గ్ షో

పోస్ట్ బాక్స్ **8977**

చట్టనూగా, **TN 37414** అమెరికా.

మా వెబ్ సైట్: **JAshow.org**